సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 82 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 12-06-2026

విదేశీ విద్యా పథకం ఈ ఏడాది నుంచే అమలు,

## అన్ని వర్గాలకూ వర్తింపు



- ఎస్సీలతో పాటు బీపీఎల్ పరిధిలోని అన్ని వర్గాలకు అవకాశం
- గత ప్రభుత్వం కంటే ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తామన్న మంత్రి డోలా
- ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, హాస్టళ్లలో ఏఐ కెమెరాల ఏర్పాటు
- అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి తరహాలో పథకం రూపకల్పన

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే 'విదేశీ విద్యా పథకాన్ని' అమలు చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకటించారు. మిగతా 2లో

## రాజ్యసభ సీటు అంశంపె బీజేపీ అనవసరంగా స్పందిస్తోంది

దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి
కేంద్ర ప్రభుత్వ 12 వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్న
ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళల భద్రతపై కేంద్రాన్ని నిలదీత
లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
విభజన రాజకీయాలు చేసే బీజేపీకి ప్రజాభిమానం ఉండదని వ్యాఖ్య



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యసభ సీటు గురించి బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాజ్యసభ సీటు అనేది మాట ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి సంబంధించిన వ్యక్తిగత విషయమని, మధ్యలో బీజేపీ నేతల అసహనం, మిగతా 2లో

- ★ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు
- ★విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు.
- ★ఢిల్లీలో గురువారం జరుగుతున్ననీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు.
- ★'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు.
- ★పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు.
- ★గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు


ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీతో విద్యార్థులకు

# భవిష్యత్తు నైపుణ్యాలు

**రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దు..**

**'ప్రాజెక్ట్ సంజీవని' అమలు..**

**సంతానోత్పత్తి రేటు తగ్గడంపై ఆందోళన..**



ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో ఈరోజు (గురువారం) జరుగుతున్ననీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర మిగతా 2లో

## అరెస్ట్ వార్తలు ఎల్లో మీడియా ప్రచారం మాత్రమే: కారుమూరి



- మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు అరెస్ట్ అంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.
- నేను అరెస్ట్ అంటూ ఎల్లో మీడియాలో వస్తున్న వార్తలు కేవలం తప్పుడు ప్రచారం మాత్రమే. మిగతా 2లో

ప్రజలపై కక్షకట్టినట్టుగా

# చంద్రబాబు రెండేళ్ల పాలన

**వైయస్సార్‌సీపీ పోరాటాలు చూసి చంద్రబాబులో వణుకు**

- కూటమి నీచ నికృష్ట పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత
- స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ సత్తా చాటాలి
- చంద్రబాబు రెండేళ్ల పాలన చూస్తే రాష్ట్ర ప్రజల మీద కక్ష కట్టినట్టుగానే ఉందని, రాష్ట్రం ఆటవిక రాజ్యంగా మారిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.




చంద్రబాబు రెండేళ్ల పాలన చూస్తే రాష్ట్ర ప్రజల మీద కక్ష కట్టినట్టుగానే ఉందని, రాష్ట్రం ఆటవిక రాజ్యంగా మారిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో

పవన్ అనే పేరును

# మార్షల్ ఆర్ట్స్ గురువు పెట్టారు

**నా అసలు పేరు ఇది కాదు: పవన్ కల్యాణ్**


- తన అసలు పేరు శ్రీ కల్యాణ్ కుమార్ అని తెలిపిన పవన్ కల్యాణ్
- స్కూల్ రికార్డుల్లో శ్రీ అనే పదాన్ని తొలగించి కె.కల్యాణ్ కుమార్ అని పెట్టారని వెల్లడి
- తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 'పవర్ స్టార్' అనే పేరు ఒక బ్రాండ్. ఆయన నడక, నడిచే స్టైల్, మాట్లాడే తీరు.. ఇలా ప్రతి ఒక్కటి అభిమానులకు పూనకాలు తెప్పిస్తాయి.



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 'పవర్ స్టార్' అనే పేరు ఒక బ్రాండ్. ఆయన నడక, నడిచే స్టైల్, మాట్లాడే తీరు.. ఇలా ప్రతి ఒక్కటి అభిమానులకు పూనకాలు తెప్పిస్తాయి. ఆయనే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి మిగతా 2లో

## భారత నౌకపై అమెరికా దాడి.. ముగ్గురు సెయిలర్లు బలి!

- ఒమన్ తీరంలో మీ **Settebello** అనే నౌకపై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.
- కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని అధికారికంగా నిర్ధారించింది.



ఒమన్ తీరంలో మీ **Settebello** అనే నౌకపై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో

## 100 మిలియన్ బ్యారెళ్ల చమురు తరలించాం

- 200కు పైగా వాణిజ్య నౌకలకు భద్రత కల్పించినట్టు ప్రకటన
- ఇరాన్‌కు ఈ విషయం ఇప్పుడే తెలిసిందన్న అమెరికా అధ్యక్షుడు
- చమురు ధరలు పెరగకుండా ఈ ఆపరేషన్ దోహదపడిందని వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక సంచలన విషయాన్ని వెల్లడించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, వ్యూహాత్మకంగా కీలకమైన మిగతా 2లో

## విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం పరుగులు



- రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమంలో కూటమి
- ప్రభుత్వం కొత్త అధ్యాయం
- చంద్రబాబు విజన్, పవన్ కళ్యాణ్ సహకారం, లోకేష్ పరుగులతో రాష్ట్రం అభివృద్ధి
- పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 1,150 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులు

గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, అయితే సీఎం చంద్రబాబు మిగతా 2లో

- 'మెగా' డీఎస్సీ. పేరులోనే మోసం
- దగా, మోసం, అబద్ధాలు, స్కామ్, ఇవే కనిపిస్తాయి
- డీఎస్సీ--2025లో అంతులేని అక్రమాలు
- దిగ్భ్రాంతికర రీతిలో తండ్రీ కొడుకుల స్కామ్
- లక్షల మంది నమ్మకాన్ని వమ్ము చేశారు
- లోతుగా దర్యాప్తు చేస్తే అనేక విషయాలు
- గతంలో ఎప్పుడూ జరగని రీతిలో డీఎస్సీ స్కామ్
- స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీలో అంతా ఇష్టారాజ్యం
- నియమావళి మారుస్తూ కొత్తగా రెండు జీఓలు
- పరీక్ష లేకుండానే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ
- పతకాలు సాధించకున్నా క్రీడా పోటీలో పాల్గొంటే చాలు!
- లక్షలాది అభ్యర్థులు, నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేసి, ఇష్టారాజ్యంగా నిర్వహించిన పరీక్ష, అభ్యర్థుల ఎంపికపై సీబీఐతో దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

డీఎస్సీ-2025లో

# సీబీఐ దర్యాప్తు జరపాలి

**లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు..**

**మెగా డీఎస్సీ స్కామ్. ఎందరికో రోదన**

**రికార్డు అంటే ఏమిటో నేను చెబుతా**



తొలి సంతకం అంటూ నానా హడావిడి చేసి టీచర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ--2025లో గతంలో ఎన్నడూ లేని, వినని విధంగా సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు అక్రమాలకు పాల్పడ్డారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సాం సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆక్షేపించారు. లక్షలాది అభ్యర్థులు, నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేసి, ఇష్టారాజ్యంగా నిర్వహించిన పరీక్ష, అభ్యర్థుల ఎంపికపై సీబీఐతో దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడు ఇంకా అనేక విషయాలు మిగతా 2లో

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో సంచలనం.. రాజ్ కసిరెడ్డి అరెస్ట్



- వైసీపీ ప్రభుత్వం హయాంలో చోటు చేసుకున్న లిక్కర్ స్కాం కేసు లో సంచలన పరిణామం చోటు చేసుకుంది.
- ఉదయం ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి సహా ఆరుగురు నివాసాల్లోనే 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు.

వైసీపీ ప్రభుత్వం హయాంలో చోటు చేసుకున్న లిక్కర్ స్కాం కేసు లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఉదయం ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి సహా ఆరుగురు నివాసాల్లోనే 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. మిగతా 2లో

# డోన్ బైబిల్ మిషన్ చర్చి లో బైబిల్ పాఠాలు,

# కథలు, పాటలతో చిన్నారుల్లో క్రైస్తవ విలువల పెంపు





డోన్ టౌన్, జూన్ 11,(సీమ కిరణం న్యూస్): పట్టణంలోని వైయస్ నగర్‌లో గల బైబిల్ మిషన్ చర్చిలో రెవరెండ్ బందెల రాజు ఏ .వోఆధ్వర్యంలో నిర్వహించిన వేకేషన్ బైబిల్ స్కూల్ (వి బి ఎస్) కార్యక్రమం గురువారం ఘనంగా ముగిసింది. వేసవి సెలవుల సందర్భంగా చిన్నారులకు ఆధ్యాత్మిక అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ ప్రత్యేక శిక్షణా తరగతులు విశేష స్పందన పొందాయి.కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు బైబిల్ పాఠాలు, క్రైస్తవ గీతాలు, చిత్రాలు మరియు బొమ్మల సహాయంతో దేవుని వాక్యాన్ని సులభంగా అర్థమయ్యేలా బోధించారు. అలాగే ప్రేమ, కరుణ, సేవాభావం, నిజాయితీ వంటి క్రైస్తవ విలువలను చిన్న వయసులోనే అలవర్చుకునేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.వేకేషన్ బైబిల్ స్కూల్ ద్వారా పిల్లలలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా రెవరెండ్ బందెల రాజు మాట్లాడుతూ సెలవులను సద్వినియోగం చేసుకుంటూ దేవుని వాక్యాన్ని నేర్చుకోవడం ద్వారా పిల్లలు మంచి నడవడిక, నైతిక విలువలు మరియు ఆధ్యాత్మిక జీవన విధానాన్ని అలవర్చు కోవడానికి సహాయ పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాని కి గుంటూరు కాకాని బైబిల్ మిషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ సామ్యూల్ కిరణ్ ఫోన్ ద్వారా పిల్లలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు, తల్లిదండ్రులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్స్ ఎం ఎస్తేర్



రాణి, రమాదేవి, ప్రశాంతి, శాంతి ప్రియ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# కాలేయ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ముందస్తు పరీక్షలతోనే కాలేయ వ్యాధులకు అడ్డుకట్ట

### ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకరశర్మ





కర్నూలు వైద్యం జూన్ 11, (సీమకిరణం న్యూస్): కాలేయ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకరశర్మ తెలిపారు.ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా గురువారం గాయత్రి ఎస్టేట్ లో ఉన్న శ్రీ సాయి గురు దత్త పాలి క్లినిక్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ కాలేయ సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు.శరీరంలోని ముఖ్య అవయవాల్లో ఒకటైన కాలేయం (లివర్) ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రస్తుతం ఫ్యాటీ లివర్, హెపటైటిస్, లివర్ సిరోసిస్ వంటి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంతో అవసరమని తెలిపారు. అధిక కొవ్వు పదార్థాలు, మద్యం సేవనం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల కాలేయ సంబంధిత సమస్యలు అధికమవుతున్నాయని హెచ్చరించారు. సమతుల ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా కాలేయ వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, మధుమేహం మరియు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం అవసరమని సూచించారు. అధిక బరువు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారు క్రమం తప్పకుండా లివర్ ఫంక్షన్ టెస్టులు, అల్ట్రాసౌండ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. యాక్ట్ నౌ స్క్రీన్ టుడే అనే నినాదంతో ఈ ఏడాది ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలేయ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్స అందించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు సూచించారు.


# అంతర్జాతీయ యోగ కార్యక్రమానికి

# రిజిస్ట్రేషన్స్ త్వరగా పూర్తి చేయాలి

### ఆర్టీసీ బస్ స్టాండ్ మరియు బస్సుల ద్వారా యోగా పై విస్తృతంగా ప్రచారం , రిజిస్ట్రేషన్ జరగాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





కర్నూలు (సీమ కిరణం న్యూస్ ) జూన్ 11:- అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున యోగా చేసే సభ్యుల రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ యోగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... కర్నూలు జిల్లా కలెక్టర్ నిర్దేశించిన ప్రకారం 4 లక్షల 62 వేల మంది యోగా చేసేవారు లక్ష్యంగా ఉన్నారని , ఆ సంఖ్యకు అధికంగా రిజిస్ట్రేషన్స్ జరగాలని వారందరూ జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యోగ కార్యక్రమం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహిస్తున్నందున అంత లోపల ప్రజలు క్యూఆర్ కోడ్ ని వినియోగించుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకొని యోగాలో పాల్గొనే వారి సంఖ్యను పెంచే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలో జూన్ 12న పాఠశాలలు మొదలవుతాయని కావున పాఠశాలల విద్యార్థులు , అలాగే కాలేజీ విద్యార్థులను అధిక సంఖ్యలో క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేయించి వారందరూ యోగా కార్యక్రమంలో పాల్గొనే చర్యలు తీసుకోవాలని డీఈవో , ఆర్ఐఓ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సమావేశమునకు హాజరైన సంబంధిత అధికారులందరిని వారికి ఇచ్చిన లక్ష్యం ప్రకారం రిజిస్ట్రేషన్లు ఎంతవరకు చేశారు అన్న వివరాలు రాబట్టి వెంటనే రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తి చేసి లక్ష్యం చేరుకోవాలని ఆదేశించారు. జిల్లాలో యోగ కార్యక్రమం పై ఆర్టీసీ ద్వారా విస్తృతంగా ప్రచారం , క్యూఆర్ కోడ్ అవగాహన ద్వారా విస్తృతంగా రిజిస్ట్రేషన్లు జరగాలని ఆదేశించారు.ప్రజలు యోగాలో పాల్గొనే దానికి గాను అన్ని ఆర్ టి సి బస్టాండ్లలో క్యూఆర్ కోడ్ తో ఉన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని , అలాగే ఆర్టీసీ బస్సు లోపల బయట క్యూఆర్ కోడ్ అగుపడే విధంగా పోస్టర్లు అంటించే ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశానికి సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ , జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి , డిప్యూటీ డిఎంహెచ్ఓ భాస్కర్ , ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసులు , ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , టూరిజం జోనల్ అధికారి లక్ష్మీనారాయణ , డి ఎస్ డి ఓ భూపతి , మెప్మా పీడీ శ్రీనివాసులు , డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , ఆర్ ఐ ఓ , డి ఈ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి



### స్వర్ణ వార్డు కార్యాలయాల ఆకస్మిక తనిఖీ – – రికార్డుల నిర్వహణ, ప్రజా సేవలపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, (సీమ కిరణం న్యూస్ ) జూన్ 11: లిప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని స్వర్ణ వార్డు కార్యాల సిబ్బందికి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలోని 4వ మరియు 6వ స్వర్ణ వార్డు కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ అందిస్తున్న సేవలు, నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... నవచేతన యాప్ ద్వారా నిర్వహిస్తున్న ూ×-ఆధారిత జుజణ స్క్రీనింగ్ కార్యక్రమం అమలు 0--6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులలో ఆరోగ్య మరియు అభివృద్ధి లోపాల గుర్తింపు, అండర్ వెయిట్ పిల్లల వివరాలు, గర్భిణీల నమోదు, రక్తపోటు మరియు మధుమేహ పరీక్షలు, యోగాంధ్ర నమోదు ప్రక్రియ, గృహ నిర్మాణాల పురోగతి, ఈ-కేవైసీ నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందిని ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు అత్యంత చేరువలో ఉండే స్వర్ణ వార్డు కార్యాలయాలు ప్రభుత్వ సేవల అందజేతలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా వెంటనే స్పందించి సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అలాగే కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలో భాగంగా మహిళా పోలీసు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. “గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్” అవగాహన కార్యక్రమాల ద్వారా ఎంతమందికి అవగాహన కల్పించారో, వార్డు పరిధిలో ఉన్న టీనేజ్ బాలికల సంఖ్య ఎంత, వారికి సంబంధించిన రికార్డులు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నిస్తూ అసంతృప్తి వ్యక్తం చేశారు. టీనేజ్ బాలికలకు సంబంధించిన సమగ్ర రికార్డులను తప్పనిసరిగా నిర్వహించి, వారి విద్య, ఆరోగ్యం, భద్రత అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారుబాల్య వివాహాల నివారణలో ఈ రికార్డులు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్న కలెక్టర్, గ్రామ మరియు వార్డు స్థాయిలో ఉన్న సిబ్బంది ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలికల సంక్షేమం, భద్రత మరియు వారి భవిష్యత్తు అభివృద్ధి కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారుఅదేవిధంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులకు ూ×-ఆధారిత జుజణ స్క్రీనింగ్, చిన్నారుల ఆరోగ్య మరియు అభివృద్ధి లోపాల గుర్తింపు, బాల్య వివాహాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయిలో పనిచేసే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే చిన్నారులు, బాలికల సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ప్రత్యేక అధికారి భాస్కర్ నాయుడు, తహశీల్దార్ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పేట ఎస్ఐ ను సన్మానించిన టిడిపి నాయకులు



నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట, జూన్ 10 (సీమ కిరణం న్యూస్) : ఏఎస్ పేట మండల నూతన ఎస్ఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన షేక్ జిలాని భాషను స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అంశాలపై వారు ఎస్ఐ తో చర్చించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం పోలీసులకు ఎల్లప్పుడూ ఉంటుందని వారన్నారు. నూతన ఎస్ఐ ప్రజలతో మమేకమై ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా విధులు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు ఎస్ఐ ను కలిసిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు, మండల మైనార్టీ నాయకులు షేక్ జిలాని భాష, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ భాషా, మండల ఉపాధ్యక్షులు దేవరాల హజరత్ అయ్య, నాయకులు డాక్టర్ ఖాజామీయా, నజీర్ అహ్మద్, యస్దాని భాష, కృష్ణారెడ్డి, షేక్ అఫ్జల్, షేక్ రహమత్ నవాజ్, గోవిందయ్య, ఇతర నాయకులు ఉన్నారు....

# జామియా మస్జిద్ పునఃనిర్మాణ కి భూమిపూజ

### ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





ప్యాపిలి మండలంలోని జలదుర్గం గ్రామంలో జామియా మస్జిద్ పునఃనిర్మాణ భూమిపూజ కార్యక్రమా నికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత సామరస్యం, సోదరభావం సమాజ అభివృద్ధికి మూల స్తంభాలని పేర్కొన్నారు. జామియా మస్జిద్ పునఃనిర్మాణం గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మస్జిద్ పునఃనిర్మాణ పనులు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఓ టి పి ద్వారా ఎరువులు పంపిణీ





వెల్దుర్తి, జూన్ 11, (సీమ కిరణం న్యూస్ ) : వెల్దుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశారు. ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రమకాంతరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే చొరవతో రైతులకు ఎప్పటికప్పుడు యూరియా, డీఏపీ ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.టిడిపి సీనియర్ నాయకుడు సుబ్బారాయుడు మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులు వెల్దుర్తిలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులు సొసైటీ ద్వారా ఎరువులు పొందేందుకు ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. రైతులు సాగు చేసిన పంట, విస్తీర్ణం ఆధారంగా ఏపీఎయిమ్స్ యాప్‌లో ఎరువుల కేటాయింపు జరుగుతుందని చెప్పారు.రైతు ఓటీపీ ధృవీకరణ అనంతరం మాత్రమే యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సుబ్బారాయుడు, సొసైటీ చైర్మన్ రమాకాంత్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ బలరాం గౌడ్, ఏడీఏ పత్తికొండ మోహన్ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా, సొసైటీ సీఈఓ హనుమంత్ రెడ్డి, డైరెక్టర్లు కోదండపాణి, వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. :::

# శాస్త్రీయ పద్ధతుల్లోనే చెత్త నిర్వహణ చేపట్టాలి

### వర్మి కంపోస్టు తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, (సీమ కిరణం న్యూస్ ) జూన్ 11:- శాస్త్రీయ పద్ధతుల్లోనే చెత్త నిర్వహణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.గురువారం గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం యూనిట్ ను పరిశీలిస్తూ, కేవలం పేడను తీసుకొచ్చి వేయడం వర్మి కంపోస్టు తయారీ కాదని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి పని తీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు.. శాస్త్రీయ విధానాలను అనుసరించి వర్మి కంపోస్టు తయారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో తడి, పొడి చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో వేరు చేసి, సక్రమంగా నిర్వహించడం ద్వారా మాత్రమే మెరుగైన పారిశుధ్య ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సంబంధిత వారిని ఆదేశించారు. శాస్త్రీయ పద్ధతుల్లో వర్మి కంపోస్టు తయారీ పై అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. జూలై మొదటి నాటికి అన్ని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలలో శాస్త్రీయ పద్ధతుల్లో వర్మి కంపోస్టు తయారీ కనపడకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డి పి ఓ భాస్కర్, గూడూరు తహసిల్దార్ వెంకటేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి నాటికి తగ్గనున్న విమాన చార్జీలు



న్యూఢిల్లీ, ప్రస్తుత పండుగ సీజన్‌లో భారీగా పెరిగిన విమాన టికెట్ చార్జీలు దీపావళి నాటికి తగ్గే అవకాశాలున్నాయి. దివాళీ, ఛత్ పూజ నాటికి దేశవ్యాప్తంగా విమాన టికెట్ ధరలు గతేడాదితో పోలిస్తే 20-25 శాతం వరకు తగ్గనున్నాయని అంచనా ట్రావెల్ పోర్టల్ ఇక్సిగో అంచనావేస్తున్నది. సామర్థ్యాన్ని పెంచుకోవడం, ఇటీవలకాలంలో చమురు ధరలు దిగిరావడంతో విమాన చార్జీలు తగ్గించడానికి పలు విమానయాన సంస్థలు కసరత్తు చేస్తున్నాయని తెలిపింది. బెంగళూరు-కోల్‌కతాల మధ్య విమాన చార్జీలు సరాసరిగా 38 శాతం వరకు తగ్గనుండగా, చెన్నై న్యూఢిల్లీ, అక్టోబర్ 14: హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆశాజనక ఆర్థిక ఫలితాలను అందుకున్నది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.4,235 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,832 కోట్ల లాభంతో పోలిస్తే 10.51 శాతం వృద్ధిని కనబరిచింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.26,672 కోట్లుగా ఉన్న సంస్థ ఆదాయం రూ.26,672 కోట్లకు ఎగబాకింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ విజయకుమార్ మాట్లాడుతూ..డాటా, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి టెక్నాలజీ సేవలకు డిమాండ్ అధికంగా ఉన్నదని, ఈ విభాగం నుంచి అధికంగా ఆర్డర్లు వస్తున్నాయన్నారు.

# తారెత్తిస్తున్న ధరలు.. సామాన్యుడి జీవనం అస్తవ్యస్థం!



**9 నెలల గరిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 5.49 శాతంగా నమోదు టోకు ధరల సూచీ 1.84 శాతానికి ఎంతకీ తగ్గని ఆహారోత్పత్తుల రేట్లు**

%×అటశ్రీఫ్‌అశీఅ% ఎ న్యూఢిల్లీ, అక్టోబర్ 14: ధరలు తారెత్తిస్తున్నాయి. విజృంభిస్తున్న ద్రవ్యోల్బణంతో సామాన్యుడి జీవనం అస్తవ్యస్థమైపోతున్నది. గత నెల అటు రిటైల్, ఇటు టోకు ద్రవ్యోల్బణం రెండూ పెరిగాయి మరి. సెప్టెంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత చిల్లర ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 5.49 శాతంగా నమోదైంది. గత ఏడాది డిసెంబర్ (5.69 శాతం) తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఇక అంతకుముందు నెల ఆగస్టులో ఇది 3.65 శాతంగానే ఉన్నది. కానీ నెల రోజుల్లో దాదాపు 2 శాతం ఎగిసింది. నిరుడు సెప్టెంబర్‌లో 5.02 శాతంగా ఉన్నది. ఈ మేరకు సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి.

### హోల్‌సేల్ రేట్లూ పైపైకే..

హోల్‌సేల్ ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) కూడా పైపైకే వెళ్తున్నది. గత నెల 1.84 శాతంగా నమోదైంది. ఆహారోత్పత్తులు ప్రధానంగా కూరగాయల ప్రభావం దీనిపైనా కనిపించింది. ఆగస్టులో ఇది 1.31 శాతంగానే ఉన్నా.. నిరుడు సెప్టెంబర్‌లోనైతే మైనస్ 0.07 శాతంగా ఉండటం గమనార్హం. కాగా, దేశంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమవుతున్నాయని ఎన్‌ఎస్‌వో చెప్తున్నది. అలాగే నిరుడు సెప్టెంబర్‌లో తక్కువగా ఉండటం వల్ల కూడా ఈసారి ఎక్కువైందనుకోవాల్సి వస్తున్నదని అంటున్నది.

### వడ్డీరేట్ల కోత ఆశలు గల్లంతే

వచ్చే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను తగ్గిస్తుందనుకుంటే ఈ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆ అంచనాలకు గండి కొట్టాయనిపిస్తున్నది. సుదీర్ఘకాలం తర్వాత ఇటీవలి ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ తమ పాలసీ వైఖరిని మార్చుకున్న విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ హాకిష్ పాలసీ (అధిక వడ్డీరేట్ల విధానం)ని అవలంభించిన సెంట్రల్ బ్యాంక్.. ఇకపై తటస్థ వైఖరి (న్యూట్రల్ పాలసీ)కి మారింది. దీంతో రెపోరేటు తగ్గుతుందన్న సంకేతాలు వచ్చాయి. అయితే ఇప్పుడు రిటైల్‌తోపాటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలు ఎగిసిపడటం ఈ ఆశలపై నీళ్లు చల్లినట్టైంది. నిరుడు ఏప్రిల్ నుంచి రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ కొనసాగిస్తున్నది. దీంతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణాలపై వడ్డీరేట్లు ఎక్కువగానే ఉంటున్నాయి. ఇది ఆయా రంగాల అమ్మకాలనూ ప్రభావితం చేస్తుండగా, దేశ ఆర్థిక వృద్ధినీ దెబ్బతీస్తున్నది. దీంతో వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఎక్కువైపోయాయి. మరి డిసెంబర్ ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ నిర్ణయం ఎలా? ఉంటుందో చూడాలి.

### కూరగాయల దెబ్బ

రిటైల్ ద్రవ్యోల్బణం ఇంతలా పెరిగిపోవడానికి కారణం ఎంతకీ దిగిరాని ఆహారోత్పత్తుల ధరలే. ముఖ్యంగా కూరగాయల రేట్లు తారా స్థాయిలోనే కదలాడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) వివరాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఈ సెప్టెంబర్‌లో 9.24 శాతానికి ఎగిసింది. ఆగస్టులో 5.66 శాతమే. నిరుడు సెప్టెంబర్‌లోనూ 6.62 శాతంగానే ఉన్నది. కానీ ఈ దఫా భారీగా పెరిగిపోయింది. బహిరంగ మార్కెట్‌లో కిలో కూరగాయలు రకాన్నిబట్టి రూ.60 నుంచి 110 పలుకుతున్నాయి. టమాట రూ.100కు సమీపంలో కదలాడుతున్న సంగతి విదితమే. ఇక పప్పుధాన్యాల ధరలూ ఎక్కువగానే ఉన్నాయి. కిలో రూ.100-150 పెట్టి కొన్నాలి వస్తున్నది. వంటనూనెల రేట్లూ కిలోకు రూ.20-40 మేర పెరిగిపోయాయి.

# బీవైడీకి దిగుమతులే దిక్కు..

## రూటు మార్చిన చైనా ఈవీ కంపెనీ



న్యూఢిల్లీ, : చైనాకు చెందిన ఈవీ కంపెనీ బీవైడీ.. భారతీయ మార్కెట్‌లో పట్టు సాధించేందుకు రూటు మార్చింది. బిలియన్ డాలర్ల పెట్టుబడితో దేశీయంగా ఓ ఉత్పాదక కేంద్రాన్ని పెట్టాలనుకు న్నప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. దీంతో ఇక దిగుమతులపైనే ఆధారపడి ఇక్కడ వ్యాపారాన్ని విస్తరించాలని నిర్ణయించుకున్నది. కొత్త ఈవీ పాలసీ కింద మోదీ సర్కారు బీవైడీ ప్లాంట్‌కు నో చెప్పిన విషయం తెలిసిందే. హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న మేఘా ఇంజినీరింగ్‌తో కలిసి ఈవీల తయారీ ఫ్యాక్టరీని తేవాలని బీవైడీ చూసిన సంగతి విదితమే. కానీ చైనాతో భారత్‌కున్న విభేదాలు, సరిహద్దు సమస్యల నడుమ లైన్ క్లియర్ అవ్వలేదు. కాగా, ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతున్న వాహనాలపై పెద్ద ఎత్తున దిగుమతి సుంకాలు పడుతున్నాయి. దీంతో విదేశీ కంపెనీల వాహనాల ధరలు దేశీయ మార్కెట్‌లో ఎక్కువైపోతున్నాయి. ఈ క్రమంలో భారత్‌లోనే ఈవీల తయారీకి బీవైడీ ముందుకొచ్చింది. ఇక్కడ ప్లాంట్ పెడితే అందులో తయారయ్యే వాహనాల ధరలు తగ్గుతాయని, మరింత పోటీనివ్వవచ్చని బీవైడీ భావించింది. కానీ పొరుగు దేశాలతో వాణిజ్యం విషయంలో కేంద్రం అనుసరిస్తున్న పాలసీతో కుదరలేదు.

# నిరాశపరిచిన రిలయన్స్

### క్యూ2లో 5 శాతం తగ్గిన ప్రాఫిట్

### గండికొట్టిన చమురు, పెట్రో కెమికల్

న్యూఢిల్లీ,: ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూలై-సెప్టెంబర్ త్రైమాసిక నికర లాభంలో 5 శాతం క్షీణించింది. ఆయిల్ రిఫైనింగ్, పెట్రో కెమికల్ వ్యాపారంలో ఆశించిన స్థాయిలో రాణించకపోకపోవడం వల్లనే లాభాల్లో గండిపడిందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.17,394 కోట్ల (ప్రతి షేరుకు రూ.25.71) నుంచి రూ.16,563 కోట్ల (ప్రతిషేరుకు రూ.24.48)కి పడిపోయింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం స్వల్పంగా పెరిగి రూ.2.38 లక్షల కోట్ల నుంచి రూ.2.4 లక్షల కోట్లకు చేరుకున్నది. రిటైల్, టెలికం రంగాలు నిలకడైన పనితీరు కనబరిచినప్పటికీ చమురు నుంచి టెలికం వర్టికల్ మాత్రం నిరాశాజనక పనితీరు కనబరిచాయని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ తెలిపారు. క్రూడాయిల్, శుద్ధిచేసిన పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాలపై ప్రతికూల ప్రభావం చూపాయన్నారు.

**కంపెనీ రుణాలు రూ.2.95 లక్షల కోట్ల నుంచి రూ.3.36 లక్షల కోట్లకు చేరుకున్నాయి. జూన్ త్రైమాసికంలో ఇవి రూ.3.04 లక్షల కోట్లుగా ఉన్నాయి.**

**ప్రస్తుతం సంస్థ వద్ద రూ.1.16 లక్షల కోట్ల నగదు నిల్వలు ఉన్నాయి.**




రిటైల్ విభాగం రూ.68,937 కోట్ల ఆదాయంపై రూ.2,836 కోట్ల లాభాన్ని గడించింది. గత త్రైమాసికంలో కొత్తగా 464 స్టోర్లను ప్రారంభించడంతో మొత్తం అవుట్‌లెట్ల సంఖ్య 18,946కి చేరుకున్నాయి.

### లాభాల్లో జియో జోరు

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో లాభాల జోరు కొనసాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.6,539 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన లాభంతో పోలిస్తే 23.4 శాతం వృద్ధిని కనబరిచింది. సరాసరిగా ఒక్కో కస్టమర్‌పై వచ్చే ఆదాయం రూ.181.7 నుంచి రూ.195.1కి చేరుకోవడం వల్లనే లాభాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 18 శాతం ఎగబాకి రూ.31,709 కోట్లకు చేరుకున్నది. టారిఫ్ ధరలు పెరగడం సంస్థకు కలిసొచ్చింది. రెండేండ్ల క్రితం సంస్థ ప్రారంభించిన 5జీ సేవలకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని, ప్రస్తుతం 14.8 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ప్రస్తుతం జియోకు 47.8 కోట్ల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. తొలి త్రైమాసికంలో ఉన్న 48.97 కోట్ల మందితో పోలిస్తే తగ్గగా, ఏడాది క్రితం ఉన్నవారితో పోలిస్తే భారీగా పెరిగారు.

### రూ.9కే 25వేల ప్రమాద బీమా..

# ఫోన్‌పే దీపావళి ఇన్సూరెన్స్




దీపావళి సందర్భంగా ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ యాప్ ఫోన్‌పే ఓ సరికొత్త ప్రమాద బీమాను పరిచయం చేసింది. బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్‌తో కలిసి కేవలం 9 రూపాయలకే రూ.25వేల వరకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని ప్రకటించింది. పటాకులు కాల్చేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ఈ కవరేజీ లభిస్తుంది. అయితే ఈ బీమా సౌకర్యం 10 రోజులు మాత్రమే ఉంటుంది. అది ఈ నెల 25 నుంచి మొదలవుతుంది. ఒకవేళ 25 తర్వాత పాలసీని తీసుకున్నట్లైతే ఆ తేదీ నుంచే మిగతా రోజులకు వర్తిస్తుంది. గాయాలపాలైతే దవాఖాన ఖర్చులు వస్తాయి. దురదృష్టవశాత్తు చనిపోయినా బీమా సొమ్మును క్లెయిం చేసుకోవచ్చు. కుటుంబంలో నలుగురికి ఈ పాలసీ కవరేజీ ఉంటుంది. పాలసీదారుడు, వారి భాగస్వామి, ఇద్దరు సంతానానికి బీమా భద్రత ఉంటుంది. ఫోన్‌పే యాప్ ద్వారా ఈ బీమా పాలసీని తీసుకోవచ్చు.

**తొలుత ఫోన్‌పే యాప్‌పై ఇన్సూరెన్స్ సెక్షన్‌ను ఎంచుకోవాలి. ఆ తర్వాత హెూం పేజీ నుంచి ఫైర్‌క్రాకర్ ఇన్సూరెన్స్‌ను సెలెక్ట్ చేసుకోవాలి.**

**మీ ప్లాన్ వివరాలు కనిపిస్తాయి. అందులో రూ.9 ఫిక్స్‌డ్ ప్రీమియంకు రూ.25,000దాకా బీమా కవరేజీ, ఇతరత్రా ప్రయోజనాలుంటాయి.**

**పూర్తిగా పరిశీలించిన తర్వాత పాలసీదారు తమ వివరాలను ఇవ్వాలి. ఆపై 'ప్రొసీడ్ టు పే'పై క్లిక్‌చేసి ప్రక్రియను పూర్తి చేయవచ్చు.**

# బీవోబీ ఉత్సవ్ డిపాజిట్ స్కీం




ముంబై, : బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) ప్రత్యేక డిపాజిట్ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రకటించిన 400 రోజుల కాలపరిమితితో ఉత్సవ్ డిపాజిట్ స్కీంపై అధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నట్లు బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి. ఈ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 7.30 శాతం వడ్డీని, సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు(80 ఏండ్లకు పైబడిన వారు) 7.95 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది. స్వల్పకాలం మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ డిపాజిట్ స్కీంలో రూ.3 కోట్ల వరకు డిపాజిట్ చేసుకోవచ్చును. 3-5 ఏండ్ల లోపు టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేటును 6.50 శాతం నుంచి 6.80 శాతానికి సవరించింది. ది ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) మరోసారి అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటింది. అంతర్జాతీయంగా ఉన్న బిజినెస్ స్కూళ్లలో ఐఎస్‌బీకి 40వ స్థానం లభించింది. ఫైనాన్షియల్ టైమ్స్(ఎఫ్‌టీ) ఇటీవల విడుదల చేసిన ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ ర్యాంకింగ్ 2024లో ఈ విషయం వెల్లడించింది. ఈ జాబితాలో భారత్ నుంచి కేవలం ఐఎస్‌బీకి మాత్రమే చోటు లభించింది.

# ఎయిర్‌టెల్, జియోకు బీఎస్‌ఎన్‌ఎల్ సవాల్..

## రూ.6కే అపరిమిత కాలింగ్, 2జీబీ డేటా

ముఖేష్ అంబానీ జియో, సునీల్ మిట్టల్‌కు చెందిన ఎయిర్ టెల్ సంస్థలకు %దీూచీూ% పెద్ద సవాల్ చేస్తోంది. ఎందుకంటే అతి తక్కువ ధరల్లో రిఛార్జ్ ప్లాన్ ధరలను ప్రకటించి అనేక మంది యూజర్లను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే రోజుకు రూ.6కే 2 జీబీ డేటా, అపరిమిత కాలింగ్ వంటి అనేక సౌకర్యాలను అందిస్తుంది. ఇందులో 2 డేటా, అపరిమిత కాలింగ్ సౌకర్యం 105 రోజుల పాటు ప్రతిరోజూ అందుబాటులో ఉంటుంది. రోజుకు రూ.7లోపే ఖర్చు అవుతుంది. ఈ ప్లాన్ 105 రోజుల చెల్లుబాటుతో అందుబాటులోకి వచ్చింది. దీనిలో వినియోగదారులు ప్రతిరోజూ 2%+దీ% డేటాను పొందుతారు.

### మిగతావి మాత్రం..

దీంతో పాటు 100 ఉచిత , అపరిమిత కాలింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలో మొత్తం 210 జీబీ డేటా అందుబాటులో ఉండగా, దీని ధర రూ. 666. దీనిని %దీూచీూ% 'సిక్సర్ ప్లాన్' అని కూడా పిలుస్తారు. కంపెనీ దీనిని మొదటిసారిగా 2017లో తీసుకొచ్చింది. జియో, ఎయిర్‌టెల్‌తో పోలిస్తే ఈ ప్లాన్ చాలా తక్కువ ధరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది మూడు నెలల కంటే ఎక్కువ కాలపరిమితితో అందుబాటులో ఉంది. ఇంత వాలిడిటీ ఉన్న జియో, ఎయిర్‌టెల్ ప్లాన్‌లు చాలా ఖరీదైనవిగా ఉండటం విశేషం.

### కొన్ని నెలల్లోనే

గత కొన్ని నెలల్లో లక్షల మంది వినియోగదారులు %దీూచీూ%కి మారారు. ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌ల కారణంగా వినియోగదారులు ఇప్పుడు వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ప్లాన్ మీకు 3.5 నెలల పాటు రీఛార్జ్ ఒత్తిడి నుంచి విముక్తిని ఇస్తుంది. దీంతో ఇకపై ప్రతి నెల రిఛార్జ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఈ ఒక్క ప్లాన్ మాత్రమే కాదు బీఎస్ఎన్ఎల్ ఇటివల ప్రవేశపెట్టిన అనేక ప్లాన్లు కూడా జియో, ఎయిర్‌టెల్, వీఐలతో పోలిస్తే తక్కువ ధరల్లో ఉండటం విశేషం.

### 5జీపై ఫోకస్

మరోవైపు ఇప్పటికే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై పూర్తి దృష్టి పెడుతోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 5జీ, 4జీ కనెక్టివిటీని మెరుగుపరచాలని కంపెనీ యోచిస్తోంది. ప్రస్తుతం ఉన్న 24,000 టవర్ల కంటే లక్ష మొబైల్ టవర్లను 4 సర్వీస్‌తో అమర్చడం ద్వారా మౌలిక సదుపాయాలను విస్తరించే ప్రణాళికలను కంపెనీ వివరించింది. ఇది కాకుండా గత కొన్ని నెలలుగా కంపెనీ కస్టమర్లు కూడా గణనీయంగా పెరిగారు.

# మెరిసిన ఐటీ, బ్యాంకింగ్ షేర్లు

### లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 592, నిఫ్టీ 164 పాయింట్ల వృద్ధి



ముంబై, అక్టోబర్ 14: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ షేర్లు మదుపరులను ఆకట్టుకోవడం, అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం కలిసొచ్చింది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 591.69 పాయింట్లు లేదా 0.73 శాతం ఎగిసి 81,973.05 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 690.81 పాయింట్లు పుంజుకున్నది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా163.70 పాయింట్లు లేదా 0.66 శాతం ఎగబాకి 25,127.95 వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్అండ్‌టీ, ఐటీసీ, ఇన్ఫోసిస్ షేర్లు భారీగా లాభాలను ఆర్జించాయి. ఈ క్రమంలోనే బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.1.35 లక్షల కోట్లు పెరిగి రూ.4,63,62,781.71 కోట్లను తాకింది.

### డీమార్ట్ షేర్లు ఢమాల్

ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికానికిగాను ఆర్థిక ఫలితాలు ఆశాజనకంగా లేకపోవడంతో రిటైల్ దిగ్గజం డీమార్ట్ మాతృ సంస్థ అవెన్యూ సూపర్‌మార్ట్స్ షేర్లు భారీగా నష్టపోయాయి. బీఎస్ఈలో 8.48 శాతం పడిపోయి రూ.4,184.45 వద్ద, ఎన్ఎస్ఈలో 8.35 శాతం క్షీణించి రూ.4,191 వద్ద నిలిచాయి.

# హెచ్‌సీఎల్ టెక్ లాభం రూ. 4,235 కోట్లు

### ఒక్కో షేరుకు రూ.12 డివిడెండ్

న్యూఢిల్లీ: దేశంలో మూడో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ హెచ్‌సీఎల్ టెక్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25), సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో కంపెనీ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 10.51 శాతం వృద్ధితో రూ.4,235 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇదే కాలానికి సంస్థ లాభం రూ.3,832 కోట్లుగా నమోదైంది. కాగా, ఈ క్యూ2లో హెచ్‌సీఎల్ టెక్ రూ.28,862 కోట్ల ఆదాయాన్ని గడించింది. 2023-24 క్యూ2లో నమోదైన రూ.26,672 కోట్ల రెవెన్యూతో పోలిస్తే 8.21 శాతం వృద్ధి కనబరిచింది. ఈ జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)తో పోలిస్తే మాత్రం కంపెనీ నికర లాభం 0.5 శాతం తగ్గగా.. ఆదాయంలో కేవలం 3 శాతం వృద్ధి నమోదైంది. డేటా అండ్ ఏఐ, డిజిటల్ ఇంజనీరింగ్, శాప్ మైగ్రేషన్ అండ్ ఎఫిషియెన్సీ ఆధారిత ప్రోగామ్‌లు సహా కంపెనీ చేతిలో ఆర్డర్లు సమృద్ధిగా ఉన్నాయని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ, ఎండీ సీ విజయ్ కుమార్ అన్నారు. కాగా, ఈ సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ మంచి ఆదాయ వృద్ధిని నమోదు చేయడంతో పాటు లాభదాయకతనూ మెరుగుపరుచుకుందని కంపెనీ సీఎఫఓ శివ్ వాలియా అన్నారు.




### మరిన్ని ముఖ్యాంశాలు..

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను హెచ్‌సీఎల్ టెక్ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి స్థిర కరెన్సీ ఆధారిత ఆదాయం వార్షిక ప్రాతిపదికన 3.5-5 శాతం మేర వృద్ధి చెందవచ్చని, ఎబిటా మార్జిన్ 18-19 శాతంగా ఉండవచ్చని హెచ్‌సీఎల్ టెక్ అంచనా వేసింది.గడిచిన త్రైమాసికంలో సంస్థ 221 కోట్ల డాలర్ల విలువైన కొత్త ఆర్డర్లను దక్కించుకుంది. అంతక్రితం త్రైమాసికంలో లభించిన 196 కోట్ల డాలర్ల డీల్స్‌తో పోలిస్తే విలువ మరింత పెరిగింది.ఈ జూలై-సెప్టెంబరులో కంపెనీ 2,932 మంది ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకుంది. అయినప్పటికీ, గత మూడు నెలల్లో ఉద్యోగుల సంఖ్య నికరంగా 780 తగ్గి మొత్తం 2,18,621 కి పరిమితమైంది. అయితే, ఉద్యోగుల వలసల రేటు మాత్రం 12.9 శాతానికి తగ్గింది. కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు 4,000 మంది ఫ్రెషర్స్‌ను చేర్చుకున్నట్లు తెలిపింది.బీఎసఈలో కంపెనీ షేరు 0.89 శాతం లాభం తో రూ.1,856 దగ్గర ముగిసింది.

# కార్పొరేట్ ఫలితాలు, ద్రవ్యోల్బణమే కీలకం!

పశ్చిమాసియాలో యుద్ధం, అమెరికా ఆర్థిక వ్యవస్థ గణాంకాలు, దేశీయ కార్పొరేట్ కంపెనీల ఆర్థిక పలితాలు, ద్రవ్యోబ్బణ డేటా నేపథ్యంలో మదుపరులు ఈ వారం మరింత అప్రమత్తంగా ఉండటం మంచిది. గత వారం మిశ్రమంగా కదలాడిన సూచీలు ఈ వారం క్రూడాయిల్ ధరలు, ఎఫ్ఐఐల పెట్టుబడుల ఉపసంహరణ, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఆటుపోట్లకు గురయ్యే అవకాశాలున్నాయి. నిఫ్టీకి ఈ వారం 25,000 వద్ద మద్దతు, 25.150 వద్ద నిరోధ స్థాయిలున్నాయి.గ్రాన్యూల్స్: జీవితకాల గరిష్ఠాన్ని తాకిన తర్వాత ఈ కౌంటర్‌లో 20 శాతం మేర కరెక్షన్ జరిగింది. ప్రస్తుతం కీలక మద్దతు శ్రేణిలో కదలాడుతున్నాయి. మెరుగైన ఆర్థిక ఫలితాలు వెలువరించ వచ్చన్న అంచనాలతో కన్సాలిడేషన్ జరుగుతోంది. గత శుక్రవారం ఈ షేరు 4.4 శాతం లాభంతో రూ.603 వద్ద క్లోజైంది. ఇన్వెస్టర్లు ఈ కౌంటర్‌లో రూ.600 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.655 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.586 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.హిందవేర్: ఏడాదిన్నర కాలంగా ఈ షేరు డౌన్‌ట్రెండ్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం కీలక మద్దతు స్థాయిల వద్ద కదలాడుతోంది. సాధారణంగా ఈ స్థాయి నుంచి ట్రెండ్ రివర్సల్ జరిగే అవకాశం ఉంది. గత శుక్రవారం 7.4 శాతం లాభంతో రూ.323 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.320 వద్ద పొజిషన్ తీసుకుని రూ.375 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే అవకాశాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.300 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.ఎక్సైడ్ ఇండస్ట్రీస్: ఈ షేరు జీవితకాల గరిష్ఠాన్ని తాకిన తర్వాత కరెక్షన్‌కు గురయింది. ప్రస్తుతం కీలక మద్దతు శ్రేణిలో షేరు కదలాడుతోంది. ఈపీఎస్ పెరుగుతుండటం, రాబోయే త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉండటంతో చక్కని డెలివరీ వాల్యూమ్‌తో ఈ షేరు బలం పుంజుకుంది. గత శుక్రవారం 3.58 శాతం లాభంతో రూ.530 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.500 వద్ద పొజిషన్ తీసుకుని రూ.580 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.470 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com